ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 01.03.2026 సమయం: 18.20 గంటలు

ముఖ్యాంశాలు

1. తమిళనాడు లోని మధురై లో 4 వేల 400 కోట్ల రూపాయల విలువైన పనులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. వీటిలో మూడు ఆకాశవాణి ఎఫ్.ఎం రిలే ట్రాన్స్ మిటర్లు ఉన్నాయి.

2. ప్రజల్లో చైతన్యం తెచ్చే కళలు, సంస్కృతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

3. శారదా పీఠం భూముల వ్యవహారంలో సమాచార లోపం వల్లే గందరగోళం తలెత్తిందని, ఆ భూములు పీఠానికే చెందుతాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

4. రోడ్డు, రవాణ శాఖపై తప్పుడు ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

**ప్రధాని**

తమిళనాడులోని మధురైలో ఈ మధ్యాహ్నం నాలుగు వేల 4 వందల కోట్ల రూపాయల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ ప్రాజెక్టులలో కుంభకోణం, యెర్కాడ్, వెల్లూరులలో మూడు కొత్త ఆకాశవాణి FM రిలే ట్రాన్స్ మిటర్లు ఉన్నాయి. ఈ ట్రాన్స్ మిటర్లు ప్రాంతీయ కవరేజీని

విస్తరించడం వల్ల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ప్రజా ప్రసార సేవలను పొందే అవకాశాన్ని పెంచుతాయి.

ఎన్ఎస్డీ

<u>వెంకయ్య</u>

అటల్ బిహారీ వాజ్ పాయి జీవితం రాజకీయ నాయకులకు ఆదర్శమని, ఆయన మాదిరిగా విలువలతో కూడిన పాలన సాగించాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచించారు. ఖమ్మంలో జరిగిన వాజ్ పాయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా 'అటల్ జీ కి అక్షర నీరాజనం' పేరిట ప్రచురించిన కవితా సంకలనాన్ని వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

**<u>బైట్ - వెంకయ్య నాయుడు</u>**

పిటిసి, ఖమ్మం

**రేవంత్ రెడ్డి**

ఇరాన్ తో పాటు గల్ఫ్ ప్రాంతాల్లో ఉన్న తెలుగు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆయా దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను, భద్రతా మార్గదర్శకాలను తప్పని సరిగా పాటించాలని కోరారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే తెలుగు ప్రజలను సురక్షితంగా రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటుందని అన్నారు.

జీఎస్

**భట్టి విక్రమార్క**

కళలు, సంస్కృతికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ లోని ఎల్ బీ ఇండోర్ స్టేడియంలో ఈరోజు జరిగిన రామదాసు జయంతి ఉత్సవాలలో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ నేల గర్వించదగ్గ గొప్ప వాగ్గేయకారుడు, భద్రాచల రామదాసు అని కొనియాడారు.

నేలకొండపల్లిలో జన్మించిన గోపన్న తన భక్తితో, కీర్తనలతో భక్త రామదాసుగా చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆయన కట్టిన భద్రాచలం ఆలయం, రాసిన కీర్తనలు ప్రతి తెలుగువారి గుండెల్లో నిలిచిపోయాయని పేర్కొన్నారు.

**పిటిసి, హైదరాబాద్**

**శ్రీధర్ బాబు**

హైదరాబాద్ కోకాపేట్‌లోని శారదా పీఠం భూముల వ్యవహారంలో 'సమాచార లోపం' వల్లే గందరగోళం తలెత్తిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఆ భూములు పీఠానికే చెందుతాయని, ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. పీఠం అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. ఈ మధ్యాహ్నం కోకాపేట్ లోని శారదా పీఠాన్ని సందర్శించి... అక్కడి రాజ శ్యామల అమ్మవారి ఆలయం, ఇతర నిర్మాణాలను మంత్రి పరిశీలించారు. అనంతరం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామీజీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

**జీఎస్**

**<u>పొన్నం ప్రభాకర్</u>**

రోడ్డు రవాణశాఖపై తప్పుడు ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఆర్టీసీ నియామకాలు పోలీసు రిక్రూట్మెంట్ సెల్ పరిధిలో చేపట్టడం జరుగుతుందని అన్నారు. డ్రైవర్ల నియామకాలపై జరుగుతున్న ప్రచారాన్ని మంత్రి ఖండించారు.

**జీఎస్**

**<u>సీతక్క</u>**

రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు జిల్లా, ఏటూరు నాగారంలో

ఈరోజు 90 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను, 38 కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...

బైట్ ... సీతక్క

పిటిసి, ములుగు

**పొంగులేటి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లలో 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈరోజు శంకుస్థాపన చేశారు. సుమారు 10 కోట్ల 70 లక్షల రూపాయల నిధులతో దీనిని నిర్మిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులకు ఇబ్బందులు కలగకుండా, ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా నాణ్యమైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.

పిటిసి, భద్రాద్రీ

**కోమటిరెడ్డి**

చత్రపతి శివాజీ మహారాజ్ వీరత్వానికి, పౌరుషానికి ప్రతీక అని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్గొండ మండలం రాములబండ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి కొత్తగా ఏర్పాటు చేసిన చత్రపతి వీర శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తల్లి మాట కోసం విదేశీ ముష్కరులను ఏరివేసి దేశాన్ని ఒక్క తాటిపైకి తెచ్చిన ఛత్రపతి శివాజీలోని గుణ గణాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

పిటిసి, నల్గొండ

**ఆది శ్రీనివాస్**

పేదవారి సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతోందని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా లోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ

కార్యక్రమాలను ఈరోజు ఆయన ప్రారంభించి లబ్ధిదారులకు ప్రభుత్వం తరఫున నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

బైట్ ... అది శ్రీనివాస్

పిటిసి, రాజన్న సిరిసిల్ల

<u>**యూరియా యాప్**</u>

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన యూరియా మొబైల్ యాప్ రైతులకు మేలు చేకూరుస్తోందని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయశాఖ అధికారి సరిత చెప్పారు. ఆకాశవాణితో ఆమె మాట్లాడుతూ...

**బైట్ : సరిత, వ్యవసాయ శాఖ అధికారి**

పిటిసి, మహబూబాబాద్

**పొన్నం ప్రభాకర్**

సిద్ధిపేట జిల్లాలోని కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు కుటుంబ సమేతంగా స్వామి వారికి బోనం, పట్నం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడుతూ... మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రమంతా సమృద్ధి వర్షాలతో పాడి పంటలతో ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

పిటిసి, సిద్ధిపేట

**పోచారం శ్రీనివాస్ రెడ్డి**

కల్యాణ లక్ష్మి పథకం సామాజిక భద్రతకు నిలువెత్తు నిదర్శనమని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈరోజు నియోజకవర్గ పరిధి లోని 178 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.

పిటిసి, కామారెడ్డి

**ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్**

అలీ ఖమేనీ మరణం తర్వాత సీనియర్ మతాధికారి అయతుల్లా అలిరేజా అరాఫీ ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా వ్యవహరించనున్నారు. ISNA వార్తా సంస్థ తెలిపిన వివరాల ప్రకారం, ఇరాన్ రాజ్యాంగ ప్రక్రియలో వారసుడిని ఎన్నుకునే వరకు సుప్రీం లీడర్ విధులను నిర్వర్తించే బాధ్యత కలిగిన తాత్కాలిక నాయకత్వ మండలిలో అయతుల్లా అలిరేజా అరాఫీని న్యాయ నిపుణుడిగా నియమించారు.

ఎన్ఎస్డీ

**నిరసనలు**

ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ మరణం తర్వాత పలు దేశాలలో పెద్ద ఎత్తున సంతాప సమావేశాలు, నిరసనలు జరిగినట్లు సమాచారం వస్తోంది. టెహ్రాన్, ఇతర ఇరాన్ నగరాల్లో, లక్షలాది మంది ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ నాయకుడికి సంతాపం తెలిపినట్లు తెలుస్తోంది. ప్రతీకారంగా, ఇరాన్‌లో మతపరమైన ప్రాముఖ్యత కలిగిన జంకరన్ మసీదు గోపురంపై ఎర్ర జెండాను ఎగురవేశారు. ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లో, ప్రజలు సంతాపం తెలియజేశారు. భారతదేశంలో, ఖమేనీ మరణాన్ని గుర్తుచేసుకోవడానికి సమావేశం జరగాల్సిన ఢిల్లీలోని ఇరాన్ కల్చరల్ హౌస్ వద్దకు పలువురు చేరుకున్నట్లు తెలుస్తోంది. ఇక, పాకిస్తాన్‌లో, కొన్ని ప్రాంతాలలో నిరసనలు హింసాత్మకంగా మారినట్లు సమాచారం అందుతోంది.

ఎన్ఎస్డీ